ప్రజాశక్తి

గురువారం 21 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

అయ్యన్నను విచారించిన పోలీసులు

గన్నవరం సభలో సిఎంపై అనుచిత వ్యాఖ్యల కేసులో జంక్షన్‌కు రాక

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : రాష్ట్రంలో ప్రస్తుతం రావణాసురుడి పాలన సాగుతోందని, ఆ పరిపాలనలో భాగంగానే ప్రతిపక్షాలపై, ప్రజలపై నిత్యం వేధింపులు పెరిగిపోతున్నాయని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఇటీవల కృష్ణాజిల్లా గన్నవరంలో నిర్వహించిన బహిరంగ సభలో సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాజీ మంత్రి పేర్ని నాని ఆత్కూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో అయ్యన్నపై హనుమాన్ జంక్షన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదుకు సంబంధించి ఆయనను గతంలో హనుమాన్ జంక్షన్ పోలీసులు విశాఖపట్నం విమానాశ్రయంలో అరెస్టు చేసి మార్గమధ్యంలో 41 ఏ నోటీసు ఇచ్చి విడిచిపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం ఆ నోటీసుకు సంబంధించి తన వాదన వినిపించేందుకు అయ్యన్నపాత్రుడుతోపాటు టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు కలిసి హనుమాన్ జంక్షన్ సర్కిల్ కార్యాలయానికి వచ్చారు. తొలుత జంక్షన్ సిఐ అల్లు నవీన్ నరసింహమూర్తి, ఆత్కూరు ఎస్ఐ శ్రీనివాసరావు ఆయనను విచారించారు. కొద్దిసేపటి (మిగతా 6లో)

ఎన్నో సమస్యలు...

- ముందుకు కదలని నీటి ప్రాజెక్టులు
- సాధారణ విస్తీర్ణంలోనూ పంటల సాగు ప్రశ్నార్థకం
- ఇంకా అమలుకాని సిఎం హామీలు
- కిడ్నీ వ్యాధితో ప్రాణాలు కోల్పోతున్న గిరిజనులు
- నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు


ఎ.కొండూరులో కిడ్నీబాధితులతో మాట్లాడుతున్న మంత్రి విడుదల రజని, కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎ రక్షణనిధి (పాతచిత్రం)

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లవుతున్నా కష్ణానది పరీవాహక ప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తప్పడంలేదు. ఎప్పటి నుండో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సాగు, తాగునీటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ప్రకాశం బ్యారేజీ దిగువున రెండు బ్యారేజీల నిర్మాణం, చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులు ముందుకు కదలడంలేదు. జలజీవన్ మిషన్లో భాగంగా


పెనమలూరు మండలం చోడవరం వద్ద బ్యారేజి నిర్మాణానికి ప్రతిపాదిస్తున్న ప్రాంతం

ఇంటింటికీ కుళాయి ఏర్పాటు మాటలకే పరిమితమైంది. స్వచ్ఛమైన తాగునీరు లభించక ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంతోపాటు మరికొన్ని తండాల్లో కిడ్నీ వ్యాధి ప్రబలి ఎంతో మంది గిరిజనల ప్రాణాలు పోతున్నాయి. ఆరు నెలల్లో సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న సమయంలో గురువారం నుండి జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలు ఏ మేరకు చర్చకు వస్తాయో చూడాలి.

కృష్ణా డెల్టాలో సాగునీటి డ్రయిన్లు, కాల్వలకు సకాలంలో మరమ్మతులు నిర్వహించని కారణంగా ఈ ఏడాది జూలైలో కురిసిన అధిక వర్షాలకు 1.25 లక్షల ఎకరాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. ఆ తర్వాత వర్షాభావం, సాగు నీటి కొరత కారణంగా ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణంలోనూ పంటలు సాగవ్వలేదు. 4 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు గత (మిగతా 6లో)

విద్యుత్... మరో కొత్త రకం బాదుడు

- బిల్లుల్లో తప్పుల పేరుతో అధిక వసూళ్లు
- సిపిడిసిఎల్ పరిధిలో 1.10 లక్షల మందిపై భారం
- అధిక వసూళ్లు ఆపాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం చిల్లకల్లు సబ్ స్టేషన్ పరిధిలో షేర్ మహమ్మద్ పేటలో వందలాది మంది విద్యుత్ వినియోగదారుల నుండి అధికంగా బిల్లులు వసూలు చేస్తున్నారు. బిల్లులో ఇచ్చిన మొత్తం కంటే అధికంగా చెల్లించాలని అధికారులు డిమాండ్ చేస్తున్నారు. బిల్లుల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయని, సర్దుబాటు ఛార్జీలు తక్కువగా పడ్డాయని చెబుతూ చెల్లింపునకు ఒత్తిడి చేస్తున్నారు. ఈనెల చెల్లించకపోతే వచ్చేనెల బకాయిలతో కలిపి ఇస్తామని బెదిరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) పరిధిలోని ఉమ్మడి కష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో సుమారు లక్షా 15 వేల మంది వినియోగదారుల నుండి ఈ విధంగా అధిక బిల్లులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. బిల్లుల్లో పొరపాట్లు పేరుతో గందరగోళానికి గురిచేయడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో (మిగతా 6లో)

అదనపు వసూళ్లని నిలిపివేయాలి : సిపిఎం నేత బాబూరావు

బిల్లుల్లో తేడాలు పడ్డాయని, ఇప్పుడు కాకపోయినా వచ్చే నెలలోనైనా బకాయిలు చెల్లించాల్సిందేనని అధికారులు చెబుతుండడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తప్పుబట్టారు. ఈ గందరగోళాన్ని ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు తొలగించాలని, తప్పులను సరిదిద్దాలని, అధిక వసూళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. మొత్తంగా సర్దుబాటు ఛార్జీల వసూళ్లనే నిలిపివేయాలని కోరారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నాయని, ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

అధిక బిల్లులు ఉదాహరణలు

వినియోగదారుడి పేరు	: శ్రీనివాసరావు
గ్రామం	: షేర్ మహమ్మద్ పేట
సర్వీసు నెంబర్	: 63321801517
బిల్లు మొత్తం	: రూ.547
అధికారులు డిమాండ్ చేస్తున్న మొత్తం	: రూ.650
అదనం	: రూ.103
వినియోగదారుడి పేరు	: షేక్ మదర్ సాహె
గ్రామం	: షేర్ మహమ్మద్ పేట
సర్వీసు నెంబర్	: 633218003269
బిల్లు మొత్తం	: రూ.322
అధికారులు డిమాండ్ చేస్తున్న మొత్తం	: రూ.395
అదనం	: రూ.73



రూ.547 వచ్చిన బిల్లు



అదనంగా వచ్చిన రూ.650 బిల్లు


ఎ.కొండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద వంటా వార్పులో సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితరులు వార్త 4లో

పెండింగ్ ధాన్యం డబ్బులు చెల్లించాలని వంటా వార్పు

నత్తనడకన అదనపు గదుల నిర్మాణం

- నాడు నేడు 2వ దశలో 587 పాఠశాలలు ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మన బడి నాడు నేడు పథకం కింద పాఠశాలల ఆధునీకరణలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణాల పనులు నేటికీ పూర్తి కాలేదు. రెండో దశ నాడు నేడు కింద జిల్లా వ్యాప్తంగా 587 పాఠశాలలను ఎంపిక చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరత సమస్య తీవ్రంగా ఉందని, దీనిని అధికమించేందుకు జిల్లాలో 482 అదనపు తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని భావించారు. అందులో భాగంగా ఏకొంకూరులో 9, చందర్లపాడులో 41, జికొండూరులో 21, గంపలగూడెంలో 19, ఇబ్రహీంపట్నంలో 34, జగ్గయ్యపేటలో 55, (మిగతా 6లో)

రూ.60 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణం



శంకుస్థాపన చేస్తున్న మాధురీ లావణ్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 45వ డివిజన్లోని రోటరీనగర్‌లో రూ.60 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రారంభించామని 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య తెలిపారు. బుధవారం కమ్యూనిటీ హాల్‌కు స్లాబ్ వేసే కార్యక్రమాన్ని కార్పొరేటర్ పూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురీ లావణ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు తమ డివిజన్ అభివద్ధికి విశేషంగా సహకరిస్తున్నారని ఆమె అన్నారు. డివిజన్లో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మైలవరపు కష్ణ ,ముత్తా వాసు, బైపినేని కోటేశ్వరరావు, కొలగాని రాజశేఖర్, నల్లం వాసు, డాక్టర్ రత్నమాచారి, కాంట్రాక్టర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.50వేలు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: ఇటీవల ఉపాధి హామీ హామీ పని చేస్తూ గుండె పోటుతో మరణించిన గురిజాల అక్కమ్మ కుటుంబానికి ఉపాధి హామీ పథకం నుండి రూ.50 వేల చెక్కును వైసిపి నాయకులు, రెడ్డిగూడెం మండల జడ్‌పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోలగాని తిరుపతిరావు, సీనియర్ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవరావు (కేశిబాబు), సర్పంచ్ అట్లూరి శ్రీనివాస్‌రావు, ఎంపిటిసి సభ్యులు గద్దల మారయ్య, మాజీ సర్పంచ్ విస్సంపల్లి రాంబాబు, గద్దల డేవిడ్, ఎంపిడిఒ బి.విష్ణు ప్రసాద్, ఎపిఒ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామంలో శాసన సభ్యులు వసంత వెంకట కష్ణప్రసాద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక సహకారంతో డిస్టిక్ మైనింగ్ ఫండ్ 35 లక్షలు, జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.4 లక్షల సిమెంట్ రోడ్డు పనులను వైసిపి సీనియర్ నాయకులు, రెడ్డిగూడెం మండల జడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతిరావు, పిఎసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవరావు (కేశిబాబు) పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్లూరి శ్రీనివాస్‌రావు, పాలంకి రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు గద్దల మారయ్య, మాజీ సర్పంచ్ విస్సంపల్లి రాంబాబు, గద్దల డేవిడ్, ఎంపిడి విష్టు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శేషగిరిరావుకు నివాళి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలో కేతవీరునిపాడులో మాజీ సర్పంచ్ మల్లెంపాటి శేషగిరిరావు (85) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. 1980-1985లో సర్పంచ్ మల్లెంపాటి శేషగిరిరావు పని చేశారు. తన సొంత నిధులతో చర్చిలకు మండపాలు కట్టించారు. 20 సంవత్సరాల క్రితమే మెడికల్ యూనివర్సిటీకి తన దేహాన్ని డొనేట్ చేశారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, సర్పంచ్ నెలకుదిటి శిరిష, వైసిపి నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు నివాళులర్పించారు.

'స్వచ్ఛత హి సేవ' పై ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను, పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర సూచనల మేరకు బుధవారం పట్టణంలోని జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా ఫైట్ ఫర్ గార్బేజ్ ఫ్రీ సిటీస్ అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు పట్టణంలో ప్లాస్టిక్ వాడుకను పూర్తి స్థాయిలో నిలిపేందుకు ప్రజలు సహకరించాలని, క్లాత్ బ్యాగ్‌లను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ తుమ్మల ప్రభాకరరావు, హఫీజున్నీసా ఫిరోజాన్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదం కోరుతూ బైక్‌ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి వత్సవాయి : ప్రతి దళిత కుటుంబానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మ గౌరవంగా బతికేందుకు రెండు ఎకరాలు భూమివ్వాలని ఎన్టీఆర్ జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నటరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మక్కపేట, గోపినేనిపాలెం, చిన్న మోదుగ పల్లి, పెద మోదిగుపల్లి, రామచంద్రపురం, ఇందుగుపల్లి, కన్నివేడు, చిట్యాల, లింగాల, వత్సవాయి, పోలంపల్లి, పెంట్యాల వారి గూడెం, డబ్బాకపల్లి, వేముల నర్వ, ఖమ్మంపాడు, తదితర గ్రామాల్లో 29న నిర్వహించే మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ చట్టాన్ని నీరుకారుస్తూ 41 సిఆర్‌పిసి ఇస్తున్న బెయిల్‌ను రద్దు చేయాలని, కేసులను త్వరగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, బాధితులకు అందాల్సిన సహాయాన్ని పునరావాసాన్ని నిర్ణీత సమయంలో అందించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. డప్పు, చర్మకారులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గజ్జలు డఫ్‌కు, డ్రెస్సు చర్మకారులకు కిటు ఇవ్వాలని కళాబందాలకు వాహన సౌకర్యం కల్పించాలని స్మశానాల్లో వత్తిని చేసే వారికి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి భతిని కల్పించాలని, స్మశాన తాళం కోసం ఇచ్చిన జీవో నెంబర్ 1235ని అమలు చేయాలని స్మశాన స్థలం లేని గ్రామాల్లో వెంటనే రెండు ఎకరాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కనకపూడి నాగభూషణం, భూతపల్లి బిక్షం, బి.రాము, చిలక నాగేశ్వరరావు, రాయల వెంకటి, పాము ప్రభాకర్, ఇస్సాకు, ప్రభుదాసు, కరిశ రత్నబాబు పాల్గొన్నారు.

వేదాద్రి ఆలయంలో బహిరంగ వేలం



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో 4 రకాల షాపులు స్థలాలకు దాములూరు గ్రూప్ దేవస్థానాల కార్యనిర్వహణాధికారి వి.భూపాల్ పర్యవేక్షణలో సీల్డ్ టెండరు కం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ పాటలు 1 సంవత్సరం కాలపరిమితికి అక్టోబర్ 1, 2023 నుండి సెప్టెంబర్ 30, 2024 వరకు దేవస్థానంలో 1 కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను లైసెన్సుకు రూ.3,69,000/-లు 2. తులసీ-పూలు అమ్ముకొను లైసెన్సుకు రూ.4,60,000లు 3.కూల్ డ్రింక్స్, పటములు, బొమ్మలు అమ్ముకొను లైసెన్సుకు రూ.13,75,000లు బహిరంగ వేలములో హెచ్చు పాట పాడారు. 4. కొబ్బరి కాయలు కిరణా అమ్ముకొను లైసెన్సుకు సరైన పాట రానందున సదరు హక్కునకు పాట వాయిదా పడింది. గత సంవత్సరము కన్నా ఈ సంవత్సరము సదరు బహిరంగ వేలముల ద్వారా ఆదాయము పెరిగినది. సదరు లైసెన్సులకు సీల్డ్ టెండర్లలో ఎవరూ పాల్గొనలేదు. ఈ బహిరంగ వేలం పాటల్లో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వి.ఇందిరాదత్తు తరుపున కెసిపి ఎ.జి.యం.రాంప్రసాద్, వేదాద్రి గ్రామ సర్పంచ్ పేరయ్య, గ్రామస్తులు పాల్గొన్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి జయ ప్రకాష్ బాబు తెలిపారు.

కాపు నేస్తం లబ్ధిదారుల సమావేశం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కాపునేస్తం పథకం అక్కచెల్లెమ్మలకు ఓ వరమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కండ్రికలోని హెల్త్ సెంటర్ ప్రాంగణంలో నాలుగో విడత కాపు నేస్తం లబ్ధిదారులతో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి బుధవారం ఆయన సమావేశమయ్యారు. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 45-60 ఏళ్ల లోపు ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన పేద మహిళలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున లబ్ధి చేకూరుతోందని మల్లాది విష్ణు అన్నారు. ఇప్పటికే మూడేళ్ల పాటు ఒక్కో మహిళ పేరిట రూ.45 వేలు జమ చేశారని.. నాలుగో విడత కలుపుకుంటే రూ. 60 వేలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంఎల్‌ఎను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లబ్ధిదారులుపాల్గొన్నారు.

సదరన్ క్యాంపు డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న సదరన్ క్యాంప్ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ ఉన్నతా ధికారులను డిమాండ్ చేశారు. సదరన్ క్యాంపులో వికలాంగత్వం ధృవీకరణ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వికలాంగులు బుధవారం ఉదయం 9 గంటలకు తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారని, కానీ 9 గంటలకు రావాల్సిన సంబంధిత డాక్టర్ మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట అయిన రాకపోవడంతో వికలాంగులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వీరిలో కొంతమంది త్వరగానే తిరిగి ఇంటికి వస్తామని చెప్పి తక్కువ కిరాయితో ఆటోలో వచ్చారని, తీరా ఆసుపత్రికి వచ్చాక గంటల తరబడి ఎదురుచూసినా డాక్టర్ రాకపోవడంతో ఆటో డ్రైవర్లు కిరాయి పెంచితే ఉంటాము, లేదంటే వెళ్ళిపోతామని చెబుతుంటే వికలాంగులు వారిని బతిమలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాగేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.



డాక్టర్ కోసం చూస్తున్న వికలాంగులు

డాక్టర్ ఆలస్యంపై తమ పార్టీ కార్యకర్తలైన ఆకుల రవి, బి.వెంకటేశ్వరరావులు ఆసు పత్రి సూపరిండెంట్ డాక్టర్ గార్గేయకు ఫిర్యాదు చేశారని, ఆమె ఆ డాక్టర్‌కు ఫోన్ చేసి మందలించడంతో ఒంటి గంట సమయంలో ఆసుపత్రికి వచ్చారని నాగేంద్ర ప్రసాద్ వెల్లడించారు. ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ ఆసుపత్రికి రాకుండా బయట సొంత ఆస్పత్రిని నడుపుకుంటూ రోగులకు వైద్య సేవల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని నాగేంద్ర ప్రసాద్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల స్పందన కార్యక్రమంలో అ డాక్టర్‌పై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అరెస్టును నిరసిస్తూ పట్టణంలో 11 రోజులుగా జరుగుతున్న దీక్ష నిర్వహిస్తున్నారు. **మైలవరం :** మైలవరంలో నాయకులు బొందలపాటి సుధాకర్, బూదేటి రామారావు, నాగేశ్వరరావు, భూక్యా పండు, మల్ల రామకష్ణ, వెంకట కోటయ్య తదితరులు 8వ రోజు దీక్షలో పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు బార్ అసోసియేషన్, టీడీపీ లీగల్ సెల్ టీమ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు బయట నిరసన తెలిపారు. టిఎన్ఎస్ ఎఫ్ అధ్వర్యంలో తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహారదీక్ష రెండో రోజు కొనసాగింది. టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు దీక్షా శిబిరంలో మోకాళ్ళపై కూర్చొని ఉరితాళ్లతో వినూత్న నిరసన తెలిపారు. **వన్‌టౌన్ :** పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ సారథ్యంలో బుధవారం ఏడవ రోజు పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్, బిసి సెల్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. రాజు సోలంకి ఆధ్వర్యంలో వాణిజ్య విభాగంవారు పాంప్లెట్స్, స్టిక్కర్స్ షాపులకు పంపిణీ చేశారు. **అజిత్‌సింగ్‌నగర్ :** 'మీతోనే మేము దేనికైనా' కరపత్రాలను టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో 64వ డివిజన్ పరిధిలోని అన్ని టీ క్యాంటీన్లు దగ్గర ప్రజలకు పంచారు. **విజయవాడ అర్బన్ :** విజయవాడ తూర్పు శాసన సభ్యులు గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమ కార్యాక్రమం చేపట్టారు. ఈసందర్భంగా అందరూ పోస్టు కార్డుపై వారి వారి అభిప్రాయాలను తెలియచేసి బాబుతో నేను సైతం అంటూ కార్డులను రాసి ఆటోనగర్‌లోని పోస్టాఫీసు వరకు నడుచుకుంటూ వెళ్లి పోస్టు బాక్స్‌లో వేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నియోజకవర్గం అభివద్ధిలో పట్టణ సమీపంలో ఉన్న పలు కర్మాగారాలు వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా భాగస్వామ్యం వహించాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండ లంలోని అగ్రహారం గ్రామంలో స్టీల్ ప్లాంట్ వారి సహకారంతో 38 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న డ్రైన్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామి నేని ఉదయభాను బుధవారం శంకు స్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అగ్రహారం గ్రామంలో స్టీల్ ప్లాంట్ వారి సిఎస్ఆర్ ద్వారా 38 లక్షల రూపాయలతో డ్రైన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఆవుల శ్రీనివాసరావు, స్టీల్ ప్లాంట్ జిఎం టి. గౌతమ్, డీజిఎం బి.యు.వి.యన్ రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో 2వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పారిశుధ్య పనులను పరిశీలించారు. వార్డులోని అక్కడక్కడ మురుగు నీరు నిల్వ ఉండటం వలన దోమల లార్వా వద్ధికి ఆవాసాలుగా దోమల సమస్య అధికంగా ఉందని స్థానికులు కమిషనర్ దష్టికి తీసుకురాగా, ఆయా వీధులను పరిశీలించి మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ పనులను నిర్వహించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా షెడ్యూల్ ప్రకారమే నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ ను 11 రోజులకొకసారి వేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయిల్ బాల్స్ ను వేయించడం ద్వారా నీటిలోని దోమల లార్వ చనిపోతుంది అని తెలిపారు. వార్డులోని అన్నీ వీధుల్లో పారిశుధ్య పనితీరు, డ్రెయిన్ల నందు మురుగు నీరు పారుదల విధానం, ఇంటింటి తడి చెత్త, పొడి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రముగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

విజిలెన్స్ బోర్డు సభ్యుడిగా కోట



ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా విజిలెన్స్ మెంబర్ గా స్థానిక జడ్పిటిసి సభ్యుడు కోటా సామ్యూల్ ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీలో నలుగురిని నియ మించగా, అందులో శామ్యూల్ ఉండటం విశేషం.

రోడ్లు, కరెంటు స్తంభాల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : సిసి రోడ్ల నిర్మాణంతో పాటు 15 కరెంట్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు 59వ డివిజన్ కార్పొరేటర్ ఎమ్‌డి షాహినా సుల్తానా హఫీజుల్లా తెలిపారు. బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు జనాబ్ ఎండి రుహుల్లా, సహకారంతో డివిజన్లో ఇప్పటికే సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.



దొరికినకాడ... దొరికినంత

- గన్నవరంలో చక్రం తిప్పుతున్న బిల్ కలెక్టర్
- షాపింగ్ మాల్స్ నిర్వాహకుల నుంచి లక్షలు డిమాండ్ ?

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల లొల్లి జరుగుతోంది. పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు ఓ బిల్ కలెక్టర్ కొత్త పన్నుల పేరుతో భవన యజమానుల నుంచి లక్షలు డిమాండ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ షాపింగ్ మాల్ నిర్వాహకుడు బిల్ కలెక్టర్ మాటలను ఫోన్ రికార్డింగ్ చేయడంతో కథ బయటికి పొక్కింది. షాపింగ్ మాల్ కు పన్ను తక్కువ వేయాలంటే మూడు లక్షలు ఇవ్వాలని ప్రతిపాదన పెట్టాడు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి తో కలిసి వెళ్లి షాపింగ్ మాల్ చుట్టూ కొలతలు వేసి వచ్చాడు. అంతే అప్పటినుంచి ఫోన్ చేసి డబ్బులు ఎప్పుడు ఇస్తారంటూ ఒత్తిడి చేయడం మొదలుపెట్టాడు. ఈ విషయం పాలకవర్గ సభ్యులకు షాపింగ్ మాల్ యజమాని ఫిర్యాదు చేయడంతో పంచాయతీలో మీటింగ్ పెట్టి మరి బిల్ కలెక్టర్‌ను పాలకవర్గ సభ్యులు చివాట్లు పెట్టారని తెలిసింది. అదేమని కార్యదర్శిని ప్రశ్నించగా తనకేం సంబంధం లేదంటూ చేతులెత్తేసారట. పర్మినెంట్ ఉద్యోగి అయిన బిల్ కలెక్టర్ డబ్బు వసూలు చేయడమే పరమావధిగా చేసుకుని జనం దగ్గర నుంచి అక్రమ సంపాదనకు తెగబడ్డాడని సిబ్బంది బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఓ షాపింగ్ మాల్ నుంచి రూ.3 లక్షలు, మరో షాపింగ్ మాల్ నుంచి 2 లక్షలు డిమాండ్ చేశారు. ఈ బిల్ కలెక్టర్ అని పంచాయతీ సిబ్బంది చెబుతుండడం గమనార్హం. గన్నవరం పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అవినీతి ఆరోపణలపై బయటకు వెళ్లిపోయిన తర్వాత ఇద్దరూ కార్యదర్శులు ఇన్చార్జిలుగా పనిచేశారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో సర్పంచ్ చెక్ పవర్ రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త భవనాలకు పన్నులు వేయడానికి ఇన్చార్జిలుగా పని చేసిన ఈఓలు సాహసించలేదు. అయితే ఎఫ్ఎసిగా బాధ్యతలు చేపట్టిన ముస్తాబాద్ కార్యదర్శి లక్ష్మి కొత్త భవనాలకు, షాపింగ్ కాంప్లెక్స్ లకు పన్నులు వేయాల్సిందే అని పట్టు పట్టారు. బిల్లు కలెక్టర్లను పిలిచి కొత్త భవనాలు షాపింగ్ కాంప్లెక్స్‌ల వివరాలను రాసి ఇమ్మని ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత ఓ బిల్ కలెక్టర్ ను తన కనుసనల్లో పెట్టుకుని కొలతలు వేయడం ఆ తరువాత డబ్బులు ఎంత కట్టాలో టాక్స్ ఎంత వేస్తామో అనే వ్యవహారం అత్యంత రహస్యంగా నడిపేస్తున్నారు. ఈ క్రమంలోనే బిల్ కలెక్టర్ ఓ షాపింగ్ మాల్ నుంచి మూడు లక్షల డిమాండ్ చేయడం వారు దానిని ఫోన్లో రికార్డ్ చేయడం పాలకవర్గ సభ్యులకు, అధికారులకు చెప్పడంతో పన్నుల దోపిడీ వ్యవహారం బయటకు వచ్చింది. అవినీతి ఊబిలో కూరుకుపోయిన పంచాయితీలు ఇన్చార్జిలుగా వచ్చిన అధికారులు పన్నుల పేరుతో పశువులకు తెగబడడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ వార్డు సభ్యులు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్కు డిపిఓ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని తెలిసింది. గన్నవరం పట్టణంలో కొత్తగా కట్టిన ఇల్లు, భవనాలు, షాపుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసే కథ నడుస్తోందని తెలుస్తోంది.

గన్నవరం పంచాయితీలో జరిగే అక్రమాలు చాలా బయటకు తీయటానికి అధికారులు రంగంలోకి దిగాలని అంటున్నారు. కొత్తగా ఇద్దరు లీడర్ ఇంటి పన్నులు వ్యవహారం వెనుక ఉన్నారని, వారి బాగోతం కూడా బయట పడే రోజులు దగ్గరపడ్డాయని, వివరాలు అతి త్వరలో మీ ముందుకు వస్తాయని వార్డు సభ్యులు చెప్పడం గమనార్హం. ఈ బిల్ కలెక్టర్ ఇంటి పన్ను కట్టలేదు, కుళాయి పన్ను కట్టలేదు అని చెప్పి వాటికి సంబంధించిన డిమాండ్ నోటీసులు ఇంటి యజమానులకు ఇవ్వకుండా ఒక తెల్ల పేపర్ పై లిస్ట్ రాసి ఇంత అమౌంట్ కట్టండి అని చెప్పి తన సెల్ ఫోన్ నెంబర్ వేసి, ఇంటి యజమానుల దగ్గర నుండి తీసుకున్న అమౌంట్ కు తగిన రసీదులు కూడా ఇవ్వకుండా రాజ్యమేలుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఆయన రాసిచ్చిన ఆధారాలు ఉన్నాయని ఇంటి యజమానులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధి జోక్యం చేసుకొని పంచాయితీ ప్రతిష్టను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

సచివాలయాల్లో రైతుల వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రైతుల సమస్యలపై పెందుర్రు, బంటుమిల్లి, ఆముదాలపల్లి సచివాలయాల్లో బుధవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన వరి పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని, 2021, 22 సంవత్సరాల్లో సార్వా పంటకు సంబంధించిన రవాణా ఛార్జీలు రైతుల ఖాతాలో నేరుగా జమ చేయాలని, 2020లో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఆముదాలపల్లి డ్రైనేజీకి సంబంధించి తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, పత్తి ప్రసాద్, చిటికినేని నాగమణి, కొల్లు బాబు, సుజ్ఞానం వినయ్‌బాబు, జన్యయవుల ఖన్నరావు, గొట్టిపాటి గంగాధరావు, నాదెళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నిమజ్జనాలకు రేవుల వద్ద అనుమతి లేదు

ప్రజాశక్తి-చల్లపల్లి: వినాయక నిమజ్జనాలకు చల్లపల్లి మండలంలోని నడకుదురు, రాముడుపాలెం రేవుల వద్ద అనుమతి లేదని తహసిల్దార్ కే.గోపాలకష్ణ ప్రకటించారు. బుధవారం ఆయన ఎస్సై చినబాబుతో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నడకుదురు, రాముడుపాలెం రేవుల్లో తగినంత నీరు లేదని తెలిపారు. నిమజ్జనాలకు అనువైన పరిస్థితి ఆ రెండు చోట్ల లేదన్నారు. చల్లపల్లి మండలంలోని ఉత్సవ కమిటీల వారు తమ గణపతి విగ్రహాలను పులిగడ్డ లేదా శ్రీకాకుళం రేవులకు తీసుకువెళ్లి నిమజ్జనం జరుపుకోవాలని తహసిల్దార్ ప్రకటించారు.



ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంజెంద్ర గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వై పి సి ప్రసాద్ మరియు వెటర్నరీ డి.డి డాక్టర్ సి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ శిబిరంలో 90 గేదెలకు, పశువులకు, 140 గొర్రెలు, మేకలకు ఎడి ఎం. లక్ష్మీనారాయణ మరియు పశు వైద్యులు డాక్టర్ జే సింతయ్య, డాక్టర్ వేణు, డాక్టర్ వీణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, కార్యదర్శి చలసాని శ్రీధర్, లైన్స్ క్లబ్ ప్రముఖులు వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, వల్లభనేని బాపయ్య చౌదరి, పొట్లూరు రవి, పోలవరపు వెంకటరావు పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు స్వప్న ఎంపిక



ప్రజాశక్తి-గన్నవరం: జిల్లా స్థాయి అండర్ 14 వాలీబాల్ జట్టుకు గన్నవరం నియోజక వర్గ జట్టు క్రీడాకారిణి సి హెచ్. స్వప్న కుమారి ఎంపికైనట్లు గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త ధనియాల నాగరాజు బుధవారం తెలిపారు. గుడివాడలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన స్వప్న అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో ఎంపిక కమిటీ ఆమెను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నాగరాజు తెలిపారు. గన్నవరం మండలం వీరపనేని గూడెం ఉన్నత పాఠశాల లో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న స్వప్న త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో కష్ణా జిల్లా అండర్ 14 బాలికల జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచి స్వప్నను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఆమె కు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బాలకృష్ణలను గుడివాడ ఉప విద్య శాఖాధికారిణి వెంకట పద్మ రాణి, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి తోట అజయ్‌కుమార్, గన్నవరం నియోజకవర్గం క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు అభినందించారు.

ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి : ఎంపిపి



మాట్లాడుతున్న హౌసింగ్ ఎఇ

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. హౌసింగ్ ఏఈ ఎన్ మల్లికార్జునరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 760 ఇళ్లకు 406 పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, తహశీల్దార్ వి.నాగభూషణం, సర్పంచులు పాతూరి రమేష్, పి.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వడ్లమన్నాడు గ్రామ సచివాలయం నందు గ్రేడ్-వి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి అకాల మరణం చెందిన చిన్నాపురం శివ శంకర్ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే రూ.25 వేలను బుధవారం ఎంపీడీవో దారపు శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి లత ఉప సర్పంచ్ రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు శేషం గోపి, పెన్నేరు ప్రభాకర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



మట్టి ఖర్చులు అందజేస్తున్న అధికారులు

జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్లు ఇప్పిస్తామంటూ మోసం

కబేళాలో విఎంసి అధికారుల పేరుతో నకిలీ పత్రాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కబేళా ప్రాంతంలో నిర్మించిన జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో ఇళ్లు ఇప్పిస్తానని రూ.3.50 లక్షలు వరకు తీసుకుని మోసగించడంపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తపేట, పైలా వారి వీధిలో జిల్లెల్ల రామారావు కుటుంబం నివాసం వుంటున్నారు. బాధితుడు ప్లాస్టిక్ వ్యాపారం చేస్తుంటాడు. అతనికి ప్లాస్టిక్ వ్యాపారం చేసే కోటి, ఆర్ఎంపి డాక్టర్‌గా పనిచేసే మస్తాన్ పరిచయమయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పెద్ద ఆఫీసర్లు తెలుసని, కబేళా ప్రాంతంలో నిర్మించిన జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి డబ్బులు కడితే ప్లాట్ ఇప్పిస్తానని దానికి మొత్తంగా రూ.3.50 లక్షలు వరకు అవుతుందని మస్తాన్ నమ్మించాడు. దీంతో రామారావు రూ.50 వేలు, రెండో సారి రూ.66 వేలు కట్టాడు. రెండో సారి కట్టిన డబ్బులకు 2021 అక్టోబర్ 20వ తేదీన జెఎన్ఎన్‌యుఆర్ఎం లబ్ధిదారులకు సమాచార లేఖ అను పేరు మీదుగా ప్రాజెక్ట్ మేనేజర్, హౌసింగ్ సేల్ సంతకంతో కూడిన స్లిప్ ఒకటి రామారావుకు ఇచ్చాడు. దానిలో లబ్ధిదారుని పేరు కింద రామారావు పేరు కూడా ఉంది. రసీదుని కట్టిన డబ్బులకు సెక్యూరిటీగా విఎంసి తరపున ఇచ్చాడు. మేము కట్టిన డబ్బులకు గ్యారెంటీ ఏమిటి అని మస్తాన్‌ను రామారావు అడిగాడు. పాత రాజరాజేశ్వరిపేట, జెపి అపార్ట్‌మెంట్‌లో షకీలా అను అమె నివాసం వుంటుందని, ఆమె ద్వారా మీకు ఇల్లు వస్తుందని రామారావుకు పరిచయం చేశాడు మస్తాన్. అనుమానం వచ్చిన రామారావు కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్ళి విచారించగా సదరు మస్తాన్, షకీలా అనువారు మోసగించినట్లు తేలింది. అయినప్పటికీ మస్తాన్ మొత్తం డబ్బులు కడితే తొందరగా ఇళ్లు ఇప్పిస్తానని చెప్పి వత్తిడి చేశాడు. అయితే మస్తాన్, షకీలాలు పుష్పలత, యోగి, జానకిరావు, జాన్‌పాల్, మరికొంతమంది చేత ఇళ్ళ కోసం డబ్బులు కట్టించారు. ఇళ్లు ఇస్పిస్తామని మాయమాటలు చెప్పి మోసగించి విఎంసి పేరుతో నకిలీ సంతకాలతో కూడిన నకిలీ పత్రాలను సెక్యూరిటీగా చూపి డబ్బులు తీసుకుని మోసగించిన మస్తాన్, షకీలాపై చర్య తీసుకోవాలని రామారావు మంగళవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.



సిమెంటు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-మోపిదేవి

గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో మోపిదేవి పంచాయతీలో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. పంచాయతీలోని రావివారిపాలెంలో గల గ్రంథాలయం ప్రక్కన 11వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సిమెంటు రోడ్డు పనులను బుధవారం గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణీ పనులను ప్రారంభించారు. 84 మీటర్ల మేర రహదారి అభివద్ధికి రూ. ఐదు లక్షలతో నిర్మించనున్నట్లు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హనుమంతు ఫణీంద్ర తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ బొప్పన శ్రీనివాస్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యురాలు రావి సుధారాణి, గ్రామ ప్రముఖులు నందిగం అభిషేకరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువల ప్రక్షాళన

ప్రజాశక్తి-విజయవాడ: నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సౌజన్యంతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్పున్కర్ ఆధ్వర్యంలో మిషన్ క్లీన్ కృష్ణా రివర్‌ను బుధవారం ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా ఇంతకు ముందు రైవస్, బందర్, ఏలూరు కాలువలను నాలుగు వేల మంది పారిశుధ్య కార్మికులతో ఐదు వేల టన్నుల వ్యర్థాలను బయటకు తీశారు. మిషన్ క్లీన్ కృష్ణలో భాగంగా బుధవారం వెయ్యి టన్నులకు పైగా వ్యర్థాలను తీశారు. తాగునీటికి ముఖ్య ఆధారమైన కృష్ణానదిలో ఎటువంటి వ్యర్థాలను పార వేయకుండా ఉండాలని కమిషనర్ కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్, కమిషనర్

316 మందికి వైద్య పరీక్షలు

సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో ఇమ్మాన్యుయేల్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో ఎముకలు, కీళ్లు, నరాలు, కండరాల సమస్యలపై ఎం.జె.నాయుడు హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బి.పి.సుగర్‌తో పాటు ఎముకల అరుగుదల పరీక్షలు చేయించి స్పెషలిస్టు డాక్టర్లు ఎం.జె.నాయుడు, రవితేజ, వంశీకృష్ణ, గౌతమ్ రోగులకు పలు సూచనలు చేశారు. హాస్పటల్ చైర్మన్ రజనీకాంత్ శర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పోస్టుమాస్టర్లు ఫణి, ఏసులతో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ ప్రారంభించారు. శిబిరంలో 316 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. **(ప్ర.వి)**

నారాయణలో గ్రాండ్ పేరెంట్స్ డే

నందిగామ : నందిగామ నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాతయ్య, నాయినమ్మలు, అమ్మమ్మలు హాజరయ్యారు. విధ్యార్థులు వారి వారి తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్.ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి గ్రాండ్ పేరెంట్స్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లలకు నేర్పించేందుకు కృషి చేస్తున్న తాతయ్య, నాయినమ్మ, అమ్మమ్మ నిజంగా అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.జి. ఎమ్. హరీష్, ఆర్.ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమార స్వామి, అకడమిక్ డీన్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్స్ ముంతాజ్ బేగం పాల్గొన్నారు. **(ప్ర.వి)**

రోడ్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కంచికచర్ల : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. జిల్లా పరిషత్ నిధులు 35 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక అరుంధతి కాలనీలో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. కంచికచర్ల గ్రామాభివద్ధికి ప్రత్యేక దష్టి సారించామన్నారు.

పలు సమస్యలపై యాత్ర

ప్రజాశక్తి - తిరువూరు : భూ సమస్యలు, డప్పు, చర్మ కళాకారుల సమస్యలపైన, దళితులకు స్మశాన వాటిక స్థలాలు కేటాయించాలని ఈ నెల 29న విజయవాడలో నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ అధ్వర్యంలో ఈ నెల 17 నుండి 26వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లోని దళిత పేటల్లో సమస్యలు గుర్తించేందకు బైక్ యాత్ర నిర్వహిస్తున్నామని నాగరాజు తెలిపారు. బుధవారం బైక్ యాత్ర తిరువూరు మధిర రోడ్డులో పర్యటించింది. దళితపేటలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.ఆనందరావు. కెవిపిఎస్ నాయకులు కుటుంబరావు, ఆకుల రవి పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొన్న నాయకులు

ప్రజా కాపునాడు విజయవాడ రూరల్ అధ్యక్షురాలిగా జమున

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలుగా మాదాసు జమున బుధవారం నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఎర్రంశెట్టి అంజిబాబు మాట్లాడుతూ పేద కాపు మహిళ పెళ్ళికానుక పథకాన్ని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టాలని కోరారు. కాపులంతా ఐక్యమత్యంతో ఒక తాటిపై ఉండాలని, కాపుల అభివద్ధికి సంక్షేమానికి కషి చేయాలని అన్నారు. రామవరపాడులో కాపు కళ్యాణ మండపం నిర్మాణం చేయాలని, కాపు కులస్తులకు కుల ధృవీకరణపత్రం ఉచితంగా ఇస్తామని చెప్పారు.



పెండింగ్ ధాన్యం డబ్బులు చెల్లించాలని వంటా వార్పు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. ఎ.కొండూరు మండలం పాత కొండూరు అట్ల ప్రగడ గ్రామాలకు చెందిన రైతుల నుండి 2021లో కొనుగోలు చేసిన ధాన్యానికి ఇంత వరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ మేరకు బుధవారం ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ 14 మంది రైతులకు సంబంధించి 11 లక్షల 30 వేలు ధాన్యం బకాయిలను ప్రభుత్వం చెల్లించవలసి ఉందన్నారు. రైతులు తమకు రావలసిన డబ్బులు కోసం విజయవాడ మంగళగిరి ఏ కొండూరు తహశీల్దార్ కార్యాలయం అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయని రైతుల గోడును అధికారులు గానీ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పుకునే ఈ ప్రభుత్వానికి సిగ్గు లేదా అని ఆయన అన్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధికి రైతులు పడుతున్న ఈ బాధలు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నుండి రైతులకు రావలసిన రైతులకు రావలసిన డబ్బులు విషయంలో తిరువూరు ఎమ్మెల్యే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు రైతు సంఘం నాయకులు అమ్మిరెడ్డి ఎస్ రామకష్ణారెడ్డి అమ్మిరెడ్డి పి ఆనందరావు చిన్న దుర్గారావు లక్ష్మారెడ్డి యోహాను రాములు, రైతులు ఈ శ్రీనివాసరావు వేంపాటి సునందన్‌రావు వెంకటేశ్వరరావు బి.రాందాసు అనిమీయ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం ముఖ్యం

ప్రజాశక్తి - గంపలగూడెం: చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అవసరమని గంపలగూడెం వైసిడిఎస్ సూపర్వైజర్ ముని లక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ కాలనీలో గల 66వ కేంద్రంలో పౌష్టికాహారం మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పౌష్టికాహార పదార్థాలను ఎలా తయారు చేసి తినాలి, ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

దళిత రక్షణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : దళిత రక్షణ యాత్రలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో వాల్ పోస్టరు ఆవిష్కరించారు. అనంతరం గొల్లపూడి నల్లకుంట రాయలపాడు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ దళితుల సమస్యల్ని తెలుసుకుంటూ సంతకాల సేకరణ చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ విజయవాడ పట్టణానికి కూతవేటు దూరములో ఉన్న విజయవాడ రూరల్ మండలంలోని గ్రామాలకు స్మశాన వాటికలు దగ్గర్లో లేవని ఉన్న స్మశాన భూములు కూడా నిండాయని ప్రత్యామ్నాయంగా రెండు ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి స్మశాన భూములు ఇవ్వాలని ఆయన అన్నారు. దళితవాడలు నివాస ప్రాంతాలు మురికి కాలువ లాగా తయారయ్యాయని ఊరి మధ్యలో నుంచి వచ్చే వరదంతా దళితవాడలను ముంచి వేస్తున్నాయని దళితవాడల్లో డ్రైనేజీ పారిశుధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు ఆవుల.వెంకట్రావు, జి.సుబ్బారావు సుధీర్, పాపారావు పూర్ణచంద్రరావు సిఐటియు నాయకులు తాళ్లూరి నరసింహారావు, హరీష్, ,సుగుణేశ్వరరావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దళితుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రస్తుతం రాష్ట్రంలో దళితులు, మహిళలపై దాడులు పెరిగాయని అటువంటి దాడులను అరికట్టి దళిత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో నాయకులు జుజ్జువరపు వెంకటరావు, కోటా కష్ణలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు చేసిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకే కేటాయించి ఎస్సీలను అభివద్ధి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయితే నిందితులకు 41 పి ఆర్ సి చట్టం కింద బెయిల్ మంజూరు చేయటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం సూర్యారావు, జగ్గయ్యపేట సిఐ జానకిరామ్, ఎస్సై రామారావు, న్యాయవాది నాగభూషణం పాల్గొన్నారు.

'ఓటును అమ్ముకోవద్దు'

జగ్గయ్యపేట: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఓటు అనే హక్కును కల్పించాలని, అటువంటి ఓటు తూటా కన్నా బలమైందని దీన్ని అమ్ముకోవద్దని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. పట్టణానికి విచ్చేసిన చైర్మన్ విక్టర్ ప్రసాద్ ర్యాలీగా పట్టణంలోని విలియంపేట, క్రిస్టియన్ పేటలను సందర్శించి దళితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని తొర్రగుంటపాలెం సమీపంలోని ఫిష్ ఆంధ్ర అవుట్లెట్ చేపల దుకాణం వద్ద బుధవారం రాత్రి విద్యావేత్త కరిశ మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఫిష్ ఆంధ్ర షాపు నడుపుతున్న కరిసే మధు పై అగ్ర కులానికి చెందిన వ్యక్తి దాడి చేయటం దారుణమని, నా జాతి జోలికొస్తే సహించేది లేదని, తాము బిఆర్ అంబేద్కర్ వారసులమని ఎవరికీ భయపడమని ఎస్సీలందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. అనంతరం చైర్మన్ విక్టర్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మానేపల్లి

జగ్గయ్యపేట: వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా విధులు నిర్వహించిన ముత్తినేని విజయశేఖర్ అకాల మరణం చెందడంతో ఆ స్థానంలో మానేపల్లి బ్రహ్మంను చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే,టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను నియమించారు. **.(ప్ర.వి)**

ఉర్దూ అకాడమీ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి - భవానీపురం : ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు న్యాయం చేయాలని, పనికి తగట్టు జీతాలివ్వాలని ఉర్దూ అకాడమీ ఉద్యోగి మొహ్మద్ ఉమర్ అన్నారు. బుధవారం భవానీపురంలో గల ఉర్దూ అకాడమీ కార్యాలయం వద్ద ఉద్యోగులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ అకాడమీ 167 మంది ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. పనికి తగ్గట్టుగా జీవితాలు లేవని వాపోయారు. తన ఉర్దూ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. చైర్మన్ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వాపోయారు. చైర్మన్ పదవి కాలం ముగియడంతో సెప్టెంబర్ నెలలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌గా ఆయూబ్ హుస్సేన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించారని తెలిపారు. బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆయన ప్రభుత్వ నియమ నిబనంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఉర్దూ అకాడమీ కార్యాలయాన్ని తన సొంత గెస్ట్ హౌస్‌లా మార్చారన్నారు. ప్రభుత్వం నుంచి హెచ్‌ఆర్‌ఏ పొందతూ కూడా కార్యాలయం నిధులతో ఏసీలు, ఫర్నిచరలు కొనుగోలు చేసి జల్సా చేస్తున్నారని తెలిపారు. తమ సమస్యలను ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు. లేని పక్షంలో తమ ప్రణాళిక రూపొందించి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఒరవడిని సష్టిస్తున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 11వ సచివాలయం 24 వ వార్డు ఉర్దూ స్కూలు, యానాది కాలనీ, మసీదు బజార్ తదితర ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయ భాను బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మరొక సారి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కుంచాపు నారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హక్కులు తెలుసుకోవాలి

ప్రజాశక్తి- తిరువూరు : ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సాయిరాం అన్నారు. బుధవారం వినియోగదారుల హక్కుల చట్టంకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ నాణ్యమైన సేవలు పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివరావు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు చదువుతో పాటు స్కిల్ డెవలప్మెంట్‌పై కూడా అవగాహన పెంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యాసంస్థల అధినేత లక్కినేని ప్రసాద్ సూచించారు. తిరువూరులోని ఎస్ఎల్ఆర్ ప్రతిభ మోడల్ డిగ్రీ కళాశాలలో సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి జీవితం వధా కాకుండా ఉండాలంటే ఉపాధి అవకాశాలు లభిం చే వత్తి నైపుణ్యతపై అవగాహన పెంచుకొని దానిలో నిష్ణాతుల అవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్.శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీమాపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ తపాలా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీఎం రోడ్లో బుధవారం పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన ప్రత్యేక శిబిరం నిర్వహించారు. నందిగామ సబ్ డివిజన్ ఎఎస్పి దేవంతన్, ఎంఓ. వెంకట్రావు తపాలా శాఖ ద్వారా ప్రజలకు ప్రమాద భీమా,పలు పథకాలను పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో తపాలా శాఖ డెవలప్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత భోజనానికి వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి గుండబోయినపాలెం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాల వాసు 25 వేల రూపాయలు వితరణగా అందజేశారు.

చెత్త డంపింగ్ సమస్యపై ధర్నా



ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో చెత్త డంపింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గన్నవరం పంచాయతీ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు పెద్దు వాసుదేవరావు, సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ... ఆగిరిపల్లి రోడ్డులో చెత్తను పారవేయడం వల్ల తీవ్రదుర్గంధం వెదజల్లుతూ 10 గ్రామాల ప్రజలు అటుగా వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో చెత్తను ఈ విధంగానే పోసి దానిని వలన పల్లి తరలించేందుకు 25 లక్షల రూపాయలు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ అదే పని చేయడానికి లక్షల రూపాయలు వ్యయం చేయడానికి అధికారులు సిద్ధమవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గొల్లనపల్లి ఏరియాలో పంచాయితీకి పర్మినెంట్గా రెండు ఎకరాల నుంచి మూడు ఎకరాల వరకు వారి గోతులు కేటాయించి ఇస్తే సమస్యకు పరిష్కారం లభించినట్లు అవుతుందని తెలిపారు. ఆ పని త్వరగా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచ్ కి వినతి పత్రం సమర్పించారు. సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ.. ఈ సమస్యను జిల్లా అధికారులు దృష్టిలో పెట్టడం జరిగిందని త్వరలోనే చెత్తను బయటకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు పఠాన్ సర్దార్, మల్లంపల్లి జయమ్మ, సాంబశివరావు, మిరప నాగేశ్వ రరావు, కే వెంకటేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పారిశుధ్యంపై అధికారులకు సూచనలిస్తున్న మేయర్

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు : మేయర్

కృష్ణాప్రతినిధి : రోడ్లపై విచ్చలవిడిగా చెత్త వేస్తే ఉపేక్షించేది లేదని మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వ రమ్మ హెచ్చరించారు. స్థానిక 17 వ డివిజనులో బుధవారం ఆమె ఆకస్మిక పర్యటన చేసి పారిశుధ్య పనులను పరిశీలించారు. రోడ్లపై పారవేసిన చెత్తా చెదారం ఉండటంతో పారిశుధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ నగర ప్రజలను కోరారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న వెనిగండ్ల రాము

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు, డోకిపర్రు గ్రామంలో మంగళవారం మృతి చెందిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను బుధవారం పరామర్శించిన గుడివాడ టిడిపి నాయకులు వెనిగండ్ల రాము. డోకిపర్రు గ్రామానికి చెందిన టిడిపి పార్టీ కార్యకర్త వార చందు (25) కుటుంబీకులను అగలూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు చేబ్రోలు కోటేశ్వరరావు (66) కుటుంబీకులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతి చెందిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసి గురువారం నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పి.వెంకటరమణ, ఎన్నికల అధికా రులు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ, బాలికలు, గర్భిణీలలో రక్తహీనత తగ్గుదల, విద్య, వైద్యం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను బుధవారం భౌతిక పరిశీలన పూర్తి చేసి పోలింగ్ నిర్వహణకు అనువుగా ఉన్నాయా లేదా గురువారం వాటి స్థితిగతుల నివేదిక అందజేయాలన్నారు. ఎక్కడైనా మరమ్మతులు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న వ్యత్యాసం తొలగించుటలో భాగంగా ఒకే ఇంటి నంబర్ పై పదికి మించి ఉన్న ఓటర్లకు సంబంధించి 4,455 ఇళ్లను ఏ ఈ ఆర్ ఓ లు వ్యక్తిగత శ్రద్ధ వహించి క్షుణ్ణంగా సమాచారం రెండు రోజుల్లో సేకరించాలన్నారు. రక్తహీనత ఉన్న బాలికలు గర్భిణీ స్త్రీల వివరాలను, సరైన ఎదుగుదల లేని బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను త్వరగా సిద్ధం చేసి రక్తహీనత, ఎదుగుదల, బరువులో పురోగతి సాధించేందుకు విద్యా వైద్య స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సంయుక్తంగా కషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవల పెంపుదలకు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించి వారికి మంచి విద్యాబోధన, కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యే దిశగా వారిని సిద్ధం చేసేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. మనబడి నాడు నేడు పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం మండల విద్యాధికారులను పర్యవేక్షించేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఈఆర్ఓలు, తహసీల్దా రులు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు


ఎంఎల్ఎకు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

వెంట్రప్రగడలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-పెదపారుపూడి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అధిక ప్రాధాన్య తనిస్తు న్నారని ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బుధ వారం రెండవ రోజు మండలంలోని వెంట్రప్ర గడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు డ్రైనేజీ రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే వాటి సమస్యను తీరుస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపిటీసీ సభ్యులు చదలవాడు పద్మజ, జాజుల శ్రీనివాసరావు, మండవ జానకి రామయ్య, చీకుర్తి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

27న కార్మికుల సమస్యలపై నిరసన



మాట్లాడుతున్న ఆర్.రఘు



మాట్లాడుతున్న ఉప్పాడ త్రిమూర్తులు

పెనమలూరు : కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మాజీ రాష్ట్ర సిఐటియు నాయకులు ఆర్. రఘు డిమాండ్ చేశారు. తాడిగడప మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై పోరంకి సిఐటియు ఆఫీసులో మున్సిపల్ వర్కర్స్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం వై సరళ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రఘు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి సన్మాన సభలో కార్మికులకు ఇవ్వాల్సినవన్నీ పది రోజుల్లో ఇస్తానని చెప్పి ఇప్పటికి కార్మికులకు ఇవ్వకపోవడం దారుణమని, ఈ విషయంలో ఎంఎల్ఎ వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షులు ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించాలని గతంలో కమిషనర్ సమ్మె నోటీసు కూడా ఇచ్చామని కానీ నేటికి సమస్యలు పరిష్కరించ లేదన్నారు. దీనికి నిరసనగా ఈనెల 27వ తారీకు కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కెమస్తాన్ వలి, కొండలు, సర్వవరపు రత్నకరుణ, బుజ్జులు, ఇందిరా, రాజు, వెంకటరెడ్డి, దుర్గారావు, కార్మికులు పాల్గొన్నారు.

వీక్లీ ఆరోగ్య మేళా ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వీక్లీ ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు అందుకు కావలసిన ఆధునిక పరికరాలను సమకూరుస్తున్నారని చెప్పారు. వైద్యశాలలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయడంతో పాటు మండల గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు అందించేం దుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం వచ్చిన వద్ధులు మహిళలు గర్భిణులను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ వీక్లీ ఆరోగ్య మేళ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, మొదటి రోజు 206 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

బిసి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడుతున్నందున మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ చట్టసభలలో బీసీ మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పక్షాలు రిజర్వేషన్ మహిళా బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్లు ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అన్ని రంగాలలో వెనుకబడిన ఓబీసీ లు చట్టసభలకు ఎన్నిక కావాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయ సూత్రానికి అనుగుణంగా మహిళలకు కేటాయిస్తున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక హోదా ఉండాలని నాగాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు లంకే శ్రీనివాస ప్రసాద్, కర్రీ కష్ణమూర్తి, అంగ్రాజు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

పుస్తకపఠనంతోనే జ్ఞానం : జడ్పిటిసి

ప్రజాశక్తి-గన్నవరం : జ్ఞాన సముపార్జనకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, అన్నింటిలో పుస్తక పఠనం ఉత్తమమైన మార్గమని దానిపై దష్టి పెట్టాలని జడ్పీటీసీ ఎఈ రాణి అన్నారు. బుధవారం గన్నవరం గ్రామంలోని గ్రంథాలయంనకు జడ్పిటిసి విద్యార్థుల కొరకు స్టోరీ బుక్స్‌కొని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు నర్రా సీతా రామరావుగారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నా జెడ్పీటీసీ విద్యార్థినీ విద్యార్థుల మరియు లైబ్రరీలో పాల్గొన్న వారి నుద్దేచింసి ఆమె మాట్లాడుతూ ఇంటర్ నెట్ నుండి మనకు లభ్యం అయ్యే సమాచారం అంతా పుస్తక పఠనం ద్వారా సంపాదించిన సమాచారం మాత్రమే అని మనం గుర్తించి పుస్తక పఠనం పై విద్యార్థులు దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ సభ్యులు గన్నే వెంకట్రావ్, కన్వీనర్ చిమట రామారావు పరిమి కోటేశ్వరరావు, లైబ్రేయన్ బాబురావు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకారం



ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మున్సిపాలిటీ ఇంజనీరు బొక్క విజయ దుర్గ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె అమలాపురం మున్సిపాలిటీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై గుడివాడ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

సిఐటియు సీనియర్ నేత వేణునాదంకు నివాళి



ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ) : సిఐటియు సీనియర్ నాయకులు జె వేణునాదం (72) సోమవారం మతి చెందారు. ఆయన స్వగ్రామమైన ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడులో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య మంగతాయారు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1972లో విశాఖపట్నంలోని బిహెచ్‌పివి ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగంలో చేరిన వేణునాదం మొదటి నుండీ సిఐటియు కార్యకర్తగా ఉంటూ కార్మికుల ఆందోళనల్లో అత్యంత చురుగ్గా పాల్గొన్నారు. అంతేగాక కార్మికులను కదిలించడానికి విశేషంగా కషి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ పరిశ్రమ బిహెచ్‌పివి పరిరక్షణకు, కార్మిక హక్కులు, వేతనాల పెంపుకు 1975లో జరిగిన 36 రోజుల సమ్మెలో, 1980లో అక్రమ లాకౌట్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఈక్రమంలోనే 1976లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. ఆ తర్వాత పార్టీ శాఖ కార్యదర్శిగా, పార్టీ ఫ్యాక్టరీ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. సూపర్‌వైజర్స్ అసోసియేషన్‌లోనూ పలు బాధ్యతలు సామర్థవంతంగా నిర్వహించారు. డిప్యూటీ ఇంజినీరుగా బాధ్యతలు నిర్వహిస్తూ 2004లో ఉద్యోగ విరమణ చేశారు. ఆయన సతీమణి మంగతాయారు కూడా గాజువాకలో సిపిఎం సభ్యురాలిగా, ఐద్వా ముఖ్య కార్యకర్తగా చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. వేణునాదంకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఆయన గత 12 ఏళ్లుగా విజయవాడ సమీపంలోని పైడూరుపాడులో నివసిస్తున్నారు. అక్కడ శాఖా కార్యదర్శిగా ఉన్నారు. వేణునాదం అంత్యక్రియలు పైడూరుపాడులో మంగళవారం జరిగాయి.

పలువురు నేతల నివాళి

పైడూరుపాడులో వేణునాదం భౌతికకాయాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, వి వి. ఆంజనేయులు, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్, మండల నాయకులు సుబ్బారావు, శ్రీకాంత్, న్యాయవాది ఆవుల వెంకట్రావు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సిపిఎం స్థానిక శాఖా కార్యదర్శి తాళ్లూరు నరసింహారావు, విశాఖపట్నం నాయకులు జంపాల శ్రీమన్నారాయణ ఫోన్లో సంతాపం తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

అయ్యన్నను విచారించిన పోలీసులు

తర్వాత గన్నవరం డిఎస్‌పి జయసింహ విచారించారు. రాష్ట్ర ప్రజలు అనుకుంటున్న మాటలను ప్రతిపక్ష నాయకుడు హోదాలో గన్నవరం బహిరంగ సభలో తాను మాట్లాడినట్లు అయ్యన్నపాత్రుడు పోలీసులకు స్పష్టం చేశారు. దాదాపు రెండు గంటలపాటు విచారణ సాగింది. అయ్యన్నపాత్రుడు చెప్పిన వివరణను కోర్టుకు నివేదిస్తామని జంక్షన్ సిఐ తెలిపారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ వైసిపి నేతలకు రివర్స్ ట్రీట్‌మెంట్ ఉంటుందని హెచ్చరించారు. మరోవైపు జంక్షన్ సిఐ కార్యాలయానికి అయ్యన్నపాత్రుడు వచ్చారని తెలియడంతో పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు అక్కడికి తరలివచ్చారు. రెండు గంటల పాటు పోలీసుల విచారణ కొనసాగడంతో అక్కడ పడిగాపులు కాశారు. అయ్యన్న బయటకు వచ్చిన తర్వాత ఆయనకు అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి, పార్టీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, కోనేరు నాని, చెన్నుబోయిన శివయ్య తదితరులు సిఐ కార్యాలయానికి వచ్చారు.

ఎన్నో సమస్యలు...

ఏడాది కన్నా 35 వేల ఎకరాలు తక్కువ విస్తీర్ణంలో వరి నాట్లు పడ్డాయి. ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల్లో తాగు, సాగు నీటి సమస్యల పరిష్కారానికి రూ.2 వేల కోట్లతో పెనమలూరు మండలం చోడవరం వద్ద 3 టిఎంసిల సామర్థ్యంతో, మోపిదేవి మండలం బండికోళ్లంక వద్ద 5 టిఎంసిల సామర్థ్యంతో ప్రతిపాదించిన రెండు బ్యారేజీల నిర్మాణానికి నిధుల కేటాయించాల్సి ఉంది. పెడన, అవనిగడ్డ, గుడివాడ, మచిలీపట్నం నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చదానికి అవసరమైన నిధులు ఇప్పటి వరకూ విడుదల కాలేదు. ఎన్టీఆర్ జిల్లాలోనూ సాగునీటి సమస్యతో సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగవ్వలేదు. ఈ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో నీటి సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం ముందుకు సాగడం లేదు. రెండు జిల్లాల్లో గుడివాడ మినహా మిగిలిన పట్టణాలు, నగరాల్లో టిడ్కో గహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి రహదారులు కనీస మరమ్మతులకు నోచుకోలేదు. జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీ రెండు జిల్లాల్లో ఎక్కడా నెరవేరలేదు. ఎన్‌టిఆర్ జిల్లాలోని ఎ.కొండూరు తదితర మండలాల్లో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. ఇప్పటికే వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమస్యపై సిపిఎం ఆధ్వర్యాన వివిధ రూపాల్లో అనేక సార్లు నిరసనలు తెలిపారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఫ్లోరైడ్ పీడిత తండాలకు కష్ణానది నుండి తాగునీటిని సరఫరా చేయాల్సి ఉంది. ఆ ప్రాంతంలో కిడ్నీవ్యాధి చికిత్సకు ప్రత్యేక ఆస్పత్రి నిర్మాణం మాటలకే పరిమితమైంది. ఈ సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యుత్...మరో కొత్తరకం బాదుడు

సరికాదంటున్నారు. బిల్లుల్లో తప్పులకు తాము బాధ్యులం కాదని పేర్కొంటున్నారు. ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, వినియోగదారుల ఛార్జీలు, ఫిక్సిడ్ ఛార్జీల పేరుతో అర్థం కాని రీతిలో అధికంగా బిల్లులు వేయడంతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

నత్తనడకన అదనపు గదుల నిర్మాణం

కంచికచర్లలో 27, మైలవరంలో 13, నందిగామలో 28, పెనుగంజిప్రోలులో 31, రెడ్డిగూడెంలో 19, తిరువూరులో 15, వత్సవాయిలో 22, వీరుల్లపాడులో 12, విజయవాడ రూరల్‌లో 26, విజయవాడ అర్బన్‌లో 99, విస్సన్నపేటలో 11 చొప్పున అడిషనల్ క్లాస్ రూమ్‌లు అందుబాటు లోకి తేవాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 3 గదులను మాత్రమే పూర్తి చేయగా 5 ఫస్ట్ ఫ్లోర్, ఒకటి రెండో అంతస్తు రూమ్‌తో కలిపి ఆరు గదులకు సంబంధించిన పనులు ఇంత వరకు ప్రారంభం కాలేదు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT GUDIVADA
E.P. NO. 8/2023 IN O.S. NO. 113/2017

Between :
Adapa Venkata Ramana Kumar,
S/o Srinivasa Rao, Hindu, aged, about 33 years, Private Employee, R/o D.No. 19/181, Munsub vari street, Bethavolu, Gudivada, Krishna District
... Petitioner / Decree Holder.
And
1) Bandreddi Venkata Rama Rao, S/o Krishna Murthy, Hindu, aged about 46 years, R/o D.No. 19-156, Munsub vari street, Bethavolu, Gudivada, Krishna District.
2) Bandreddi Subramanyeswara Rao, S/o Krishna Murthy, Hindu, aged about 51 years, Business, R/o D.No. 19-156, Munsub vari street, Bethavolu, Gudivada, Krishna District.
...Respondents/ Judgement Debtors.

పై నెంబరు Execution Petition లో Respondents/ Judgement Debtors 1, 2 లకు రూల్ 64 నోటీసుల నిమిత్తం ది. 04-10-2023 తేదీకి వాయిదా అయివున్నది. ఆక్షేపణలు వున్నయెడల అదేరోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ కోర్టుకు వచ్చి ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల కోర్టువారు మీకు పరోక్షంగా తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

గుడివాడ
తేది: 18-09-2023

ఇట్లు
సిహెచ్.వెంకటరమణ,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9985091910

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CUM 16 th ADDITIONAL DISTRICT COURT AT NANADIGAMA.
M.V.O.P.No.6/2023.

BETWEEN:
Savalam Veera Raghvulu. □□Petitioner.
And
1. Katta Anand Kumar.
2. K. Raghunath Rao.
3. United India Insurance Company Limited
□.Respondents.

To, [Respondent No.2.]
K. Raghunath Rao S/o Narasayya, Hindu, age 46 year, Owner of the Car AP 16 CU 0094, Door No. 22-13/1, Bank Colony, Vijayawada, NTR District, Cell. No. 94404 21582, Pin-520004.

Please take notice that the above named petitioner got filed the above M.V.O.P., for compensation against you and another and the same stands posted to 06.10. 2023 for your appearance. Therefore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-K. KRISHNA RAO
JAGGAIAHPETA.

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/833/2018 **08.08.2023**

IDBI Bank, Danavaipeta Branch, East Godavari District.
Versus
Sri Pulagam Eswar Reddy & others
To
(CD-1) Sri. Pulagam Eswar Reddy, S/o Venkata Satyanaryana Reddy, D No. 1-113/1, Devapudi Village, Mudinepalli Mandal, Krishna District, Andhra Pradesh.
(CD-2) Sri. Goluguri Sri Rama Reddy, S/o Satyanarayana Reddy, D No. 26-8-28/S1, Shirdi Sai Apartments. Balusumudi, Bhimavaram, West Godavari District, Andhra Pradesh.
(CD-3) Sri. Kovvuri Muni Vara Prasad Reddy, S/o K. Manikyala Reddy, D No. 2-133/1, Pallapu Veedhi, Rayalam Village, Bhimavaram, West Godavari District, Andhra Pradesh.
(CD-4) Sri. Guttula Lenin, S/o Rama Krishna, D No.24-181/2, Bothuvaripalem, Attili, West Godavari District, Andhra Pradesh.
(CD-5) Sri. Vintha Pratap Reddy, S/o Satyanarayana Reddy, D No. 22-16-7, R.H. Road, Ward No.9, Bhimavaram, West Godavari District, Andhra Pradesh.
(CD-6) Sri. Kovvuri Anjaneya Reddy, S/o Bhaskar Reddy, D No.1-139, Aravalli Village, Attili Mandal, West Godavari District, Andhra Pradesh.
(CD-7) Sri. Anisetty Mavullu, S/o Satyam, D No. 14-6, Yanamaduru Village, Bhimavaram, West Godavari District, Andhra Pradesh.
(CD-8) Sri. Shaik Mohabub Subhani, S/o Kutubuddin, D No. 2-93, Pedalanka, Mulalanka Village, Kalidindi Mandal, Krishna District, Andhra Pradesh.
(CD-9) Sri. Goluguri Rama Krishna Reddy, S/o. Satyanarayana Reddy, D.No. S-1, Shiridi Sai Apartments, Bhimavaram, West Godavari Dstrict, Andhra Pradesh.

In view of the Recovery Certificate dated 25.01.2018 issued in OA. No. 88 of 2016 by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam an amount of Rs. 1,42,70,285/-(Rupees one crore forty two lakhs seventy thousand two hundred and eighty five only) due against you together along with pendentellite and future interest @12.75% per annum with yearly rests on the above said amount from 01.02.2016 till the date of payment/ realization with costs of Rs. 1,80,000/-.

You are hereby call upon to deposit to pay the above sum within 15 days of the receipt of this notice, failing which the recovery shall be made as per rules.

In addition to the sum aforesaid you will be liable to pay, -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal on this day 08th August 2023)

(Avasarala Anil)
Recovery Officer,
Depts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Saibaba Street, Narayana Bhavanam, Daba Gardens, Visakhapatnam - 530 020

FORM No. I.T.C.P 17

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

(See rule 52 & 53 of the Second Schedule to the Income-tax Act, 1961)

R.P. No. 1041 of 2018 in OA No. 609 of 2015

IDBI Bank limited, Bhimavaram Branch, Bhimavaram, West Godavari District
Versus
Sri. Peddi Nancharayya & others
To,
(CD-1) Sri Peddi Nancharayya, S/o Sri. Pandurangarao, D.No. 1-1089-8, Ward-1, Sarada Nagar Colony, Machilipatnam, Krishna District.

Whereas In execution of Recovery Certificate dated 11-01-2018 in O.A.No. 609/2015 issued by the Hon'ble Presiding, Debts Recovery tribunal, Visakhapatnam for an amount of Rs.1,00,59,325/- (Rupees one crore fifty nine thousand three hundred and twenty five only) together with pendantellite and future interest @ 13.25% p.a. with yearly rests from 14.09.2015 till date of payment /realization along with costs of Rs. 78,000/- forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice had been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof; You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof,

SCHEDULE

Properties of Sri. Kandula Suribabu, S/o Sri. Venkateswara Rao (3rd Defendant)

Vacant site admeasuring 1092.69 Sq.mts - Ac 0.27 cents on western side out of Ac. 0.50 cents on southern side out of Ac. 1.00 cents on western side out of Ac. 2.00 cents out of Ac. 4.00 cents northern side out of Ac. 6.00 cents on southern side out of Ac. 23.15 cents in full covered by RS No. 697 situated at Gunupudi, Bhimavaram, within Bhimavaram Municipal limits within SRO of Gunupudi, West Godavari District within the following boundaries :**East:** Land of Vendor, **South:**30' Wide road, **West:** Land of Inumul Suresh, **North:** Land of Sunkara Venkataratnam.

SCHEDULE-II

Properties of Sri. N Nomu Prasad, S/o Sri. Yesubabu (5th Defendant),

Property - I : Vacant site admeasuring 1258.4 Sq.yds = 1052.22 Sq. mts = Ac. 0.26 cents on western side out of Ac. 0.50 cents on northern side out of Ac 1.00 cents on eastern side out of Ac 2.00 cents on western side of Ac. 4.00 cents on northern side out of Ac. 6.00 cents on southern side out of Ac. 23.15 cents in full covered by RS No. 697 situated at Gunupudi, Bhimavaram, within Bhimavaram Municipal limits within SRO of Gunupudi, West Godavari District within the following boundaries: **East :**Land of Ubbarapu Prabhakar, **South :**Land of Mindi Apparao, **West :** Land of Matta Prabhakar, **North :** 30' wide road

Property -II : Vacant site of an area of 500 Sq.yds = 420 Sq.mts near D No. 4-155 in layout Plot No. 14 of layout land out of Ac. 4.04 cents comprising of Ac. 0.01 cents in RS 514/1 and Ac. 4.03 cents in RS. No. 514/3 situated at Arisepalli Village, within Ariscpalli Panchayat, Machilipatnam Mandal, within SRO of Pedana, Krishna District within the following boundaries: **East :** Layout Plot No. 15 site, **South :** 20' wide layout road, **West :** Site of Valluri Praveen **North :** Tallapalem Canal Bund road

Properties of Sri. Rampurapu Nathanial Raju, S/o Ruben (4th Defendant)

Property - I : Vacant site of an area of 690 Sq.yds = 576.95 Sq. mts near D No. 6-92 on western side,out of Ac. 1.00 cents out of Ac. 18.30 cents in full covered by RS No. 159 situated at Yanamadurru within Yenamudurru Gram Panchayat, Bhimavaram within SRO Bhimavaram, West Godavari District within the following boundaries: **East :**Site of Kodali Naveen Rao, **South :**Site of Kothapalli Narayanaraju, **West :** site of Chaganti Subrahrnanyam, **North :** 30' wide joint passage

Property -II : Vacant site of an area of 950 Sq.yds = 794.35Sq.mts near D No. ,6-92 on western side out of 1700 Sq.yds eastern side, out of Ac. 1.00 cents out of Ac. 18.30 cents in full covered by RS No.159 situated at Yanamaduru, Yanamaduru Grama Panchayath within Bhimavaram SRO, Bhimavaram, West Godavari District within the following boundaries: **East :**Site of Kodali Naveen Rao, **South :** Site of Kothapalli Narayanaraju, **West :** site of Kodali Naveen Rao, **North :** 30' wide joint passage

Property - III : Vacant site of an area of 850 Sq.yds =710.73 Sq.mts near D No. 6-92 on eastern side out of 2465 Sq.yds western side, out of Ac. 1.00 cents out of Ac. 18.30 cents in full covered by RS No. 159 situated at Yanamadurru within Yenamudurru Gram Panchayat, Bhimavaram within SRO Bhimavaram, West Godavari District within the following boundaries: **East :** Site of Kodali Naveen Rao **South :** Site of Kothapalli Narayanaraju **West:** site of Chaganti Subrahmanyam **North :** 30' wide joint passage

Properties of Sri. Kodali Naveen Rao S/o Tatabaiah (2nd Defendant)

Property - I : Vacant site of an area of 750 Sq.yds = 627.12 Sq. mts near D No. 6-92 on eastern side western side, out of Ac. 1.00 cents out of Ac. 18.30 cents in full covered by RS No. 159 situated at Yanamadurru within Yenamudurru Gram Panchayat, Bhimavaram within SRO Bhimavaram, West Godavari District within the following boundaries: **East :** Road **South :** Site of Kothapalli Narayanaraju **West :** Site of Rampurapu Nathanial Raju **North :** 30' wide joint passage.

Property - II :Vacant site of an area of 925 Sq.yds = 773.44 Sq. mts near D No. 6-92 on eastern side out of 1615 Sq.yds on western side, out of Ac. 1.00 cents out of Ac. 18.30 cents in full covered by RS No. 159 situated at Yanamadurru within Yenamudurru Gram Panchayat, Bhimavaram within SRO Bhimavaram, West Godavari District within the following boundaries: **East :** Rampurapu Nathanial Raju **South :** Site of Kothapalli Narayanaraju **West :** site of Rampurapu Nathanial Raju **North :** 30' wide joint passage

Property - III : Vacant site of an area of 675 Sq.yds = 564.4 q. mts near D.No.6-92, on western side out of 2375 Sq.yds on eastern side, out of Ac. 1.00 cents out of Ac.18.30 cents in full covered by RS No. 159 situated at Yanamadurru within Yenamudurru Gram Panchayat, Bhimavaram within SRO Bhimavaram, West Godavari District within the following boundaries: **East :** Rampurapu Nathanial Raju **South :** Site of Rampurapu Nathanial Raju **West :** site of Rampurapu Nathanial Raju **North :** 30' wide joint passage.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 16th August 2023);

(Avasarala Anil)
Recovery Officer,
Depts Recovery Tribunal, Visakhapatnam

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక టిడిపి కార్యాలయంలో 8వ రోజు రిలే నిరహారదీక్షలో డాక్టర్ గొర్జి సత్యనారాయణ అధ్వర్యంలో బిసి సంఘం నాయకులు రిలే నిరహారదీక్షలు నిర్వహించారు. దీక్షలు చేస్తున్న బిసి సంఘ నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసి రావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకర్ల సురేష్, కంచర్ల సుధాకార్, నెరుసు కాశీ, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, అంగడాల శ్రీనివాస్, గండికోట గోపి, మజ్జడ నాగరాజు, శొంఠి నాగేశ్వరరావు, అట్లూరి రమణప్రసాద్, ఆరేపల్లి పాండు, బుసనబోయిన జగన్, పామర్తి కన్యభాస్కర్‌రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని బోస్ బొమ్మ సెంటర్లో బుధవారం మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకటరత్న ప్రసాద్, (పాపాయి) తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వంకినేని రంగారావు, వెంకటనారాయణ, కూచిపూడి బిందు మాధవి, కూచిపూడి నైన సీతాచౌదరి, వెలగపూడి పద్మ, కూచిపూడి పార్వతి, సజ్జ శ్రీదేవి, తుమ్మల భానుమతి, చలసాని లీలావతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : తెలుగుదేశం జనసేన పార్టీల జిల్లా నాయకులు కార్యకర్తలతో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం సాయంత్రం మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రాము, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలో భాగంగా బుధవారం పార్టీ కార్యాలయం ఎదుట ఈఎన్ఎస్ఎఫ్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం ప్రారంభించారు. ఈ దీక్షలకు జనసేన పార్టీ నాయకులు గుడివాడ శేషబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమారిస్తున్న ఖండిస్తూ బాబును వెంటనే విడుదల చేయాలని రాజ మహేంద్రవరం సబ్ జైలుకు ఉత్తరాలు పోస్ట్ బాక్స్ లో వేసి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తమ నిరసన తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికమణి పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార రాజా అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని పమిడిముక్కల శివాలయం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు మైనేని ఇందిరా, జక్కా శ్రీని వాసరావు, లక్ష్మీనారాయణ, తోడేటి ముత్తయ్య , గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : రాష్ట్రాభివద్ధిని కాంక్షించే మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కోనేరు నాని, బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొన్నారు. ఆరుగొలను టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రహదారిపై క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్ ,తుమ్మల బ్రహ్మజీ, మద్దాల వెంకటేశ్వరరావు, అన్నే అనిల్, రెడ్డి కూర్మారావు, చిన్నం మాణిక్యాలరావు, తదితరులతో పాటు మహిళలు పాల్గొన్నారు



గుడివాడలో...


పెదపారుపూడిలో...


అవనిగడ్డలో...


పమిడిముక్కలలో..


బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్

ప్రజాశక్తి-మోపిదేవి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు పేర్కొన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా బ్లీచింగ్ ను చల్లారు. గ్రామంలోని ప్రధాన, అంతర్గత రోడ్లపై అలాగే రోడ్లకు ఇరువైపులా గుంతలలో దట్టంగా బ్లీచింగ్ ను చల్లించారు. దోమల నివారణకు ఏబేటు ద్రావణాన్ని స్ప్రే చేయించడంతోపాటు సాయంత్రం వేళల్లో దోమలను నివారించడానికి ఫాగింగ్ చేయించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్, కార్యదర్శిలతో కలిసి ఇంచార్జ్ ఇవోపిఆర్డి పేర్ని మాధవేంద్రరావు పనులను పరిశీలించారు.

అవనిగడ్డ సిఐగా రమేష్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సీఐగా ఎల్ రమేష్ నియమిస్తూ ఏలూరు ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్లో సిసిఎస్ గా పనిచేస్తున్న రమేష్‌ను అవనిగడ్డ సిఐగా బదిలీ చేయగా ఇప్పటివరకు అవనిగడ్డ సిఐగా విధులు నిర్వహిస్తున్న జి శ్రీనివాసును ఏలూరు రేంజ్ కార్యాలయానికి వీఆర్లోకి తీసుకున్నట్లు తెలిసింది.



పాడిపరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వ అని, పాడి పరిశ్రమ అభివద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం పాల కేంద్రం వద్ద పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులు సాధించడంతో ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, పమిడి ముక్కల మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మోరంపూడి గంగరాజు, మండవ వెంకటసురేష్, పోరంకి రాము, కలపాల రాఘవులు, సొంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మిధున్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : ప్రపంచమే గౌరవించే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి దేవాలయంలా భావించే పార్లమెంటులో సహచర టీడీపీ ఎంపీ రామ్మోహననాయుడును అగౌరవంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య అగ్రహం వ్యక్తం చేశారు. కె.సీతారాంపురంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎంపీ మిదున్‌రెడ్డి అనుచితంగా మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి తక్షణం బీసీలకు క్షమాపణ చెప్పాలని చెన్నుబోయిన శివయ్య డిమాండ్ చేశారు.

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం : కోట్లాది రూపాయల విలువైన ట్యాబ్‌లను విద్యార్థులకు అందించిన ప్రభుత్వ ఆశయం నెరవేరాలంటే ఆయా ట్యాబ్‌ల సద్వినియోగానికి ఉపాధ్యాయులు కషి చేయాలని గన్నవరం మండల విద్యాశాఖాధికారి రామ్ బాలాసింగ్ అన్నారు. బుధవారం గన్నవరం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల వినియోగంలో సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఉపాధ్యాయులకు జిల్లా నోడల్ అధికారి మహమ్మద్ దావూద్ (బైజుస్ టాబ్స్,) పి.శివాజీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ట్యాబలు ఉపయోగించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. ట్యాబ్‌లు పగిలిపోయినప్పుడు స్థానిక సచివాలయంలో ఫిర్యాదు చేసి ఎక్‌నాలెడ్జిమెంట్ తీసుకోవాలని, ట్యాబ్‌లు పోయినప్పుడు అనగా దొంగిలించబడినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. మెమరీ కార్డులకు సంబంధించిన సమస్యలను మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ద్వారా జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. ట్యాబ్‌ల ఉపయోగంలో ఎదురయ్యే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కరించి వీలుకానప్పుడు అధికారులకు తెలియజేసి పరిష్కారాలు తెలుసుకుని విద్యార్థులందరూ ట్యాబ్ ను సద్వినియోగపరుచుకోవాలని జిల్లా నోడల్ అధికారి మహమ్మద్ దావూద్, పి. శివాజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయని రవీంద్ర భవాని, మండల సిఆర్ఎంటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి-ఉయ్యూరు : అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ విధానం అమలు చేస్తానని పాదయాత్ర సందర్భంగా మాటిచ్చిన జగన్మోహన్ రెడ్డి మాటతప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీఎం దాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న జీపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉయ్యూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి నోటికి నలుపు రంగు రిబ్బన్లు కట్టుకుని, నల్ల జెండాలతో అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన తెలిపి పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహిం చారు. గురువారం నుండి జరిగే అసెంబ్లీ సమావేశంలో జీపీఎస్ విధానం బలవంతంగా అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం చూస్తుందన్నారు. యుటిఎఫ్ నాయకుడు జీవీ రమణ మాట్లా డుతూ గత ప్రభుత్వంలో ఇద్దరు జేఏసీ నాయకులు అండ చూసుకుని ఉద్యోగుల హక్కులు కాలరాస్తే ఆప్రభుత్వం 2019 ఎన్నికల్లో కాలగర్భంలో కలసి పోయిందని, ఇప్పుడు నలుగురు జేఏసీల అండచూసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయులను పట్టించు కోకుండా ఇష్టం వచ్చినట్టు ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి తగిన శాస్తి తప్పదన్నారు. రాజస్థాన్, చత్తీస్ ఘడ్, జార్కండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, సిక్కిం రాష్ట్రాలు పాత పెన్షన్ పునరుద్ధరిస్తే ఏపీలో మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ జీపీఎస్ పేరుతో మోసం చేసేందుకు పూనుకుందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీరయ్య ఆరో పించారు. అసోసియేట్ అధ్యక్షుడు కె. నాంచారయ్య, అబ్దుల్ హబీబ్, గ్రామ, వార్డు సచివాలయ నాయకులు హరీశ్, రమేశ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

గణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహెూత్సవాలు 3వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం మాజీ కౌన్సిలర్ జ్యోతుల సత్యవాణి, శ్రీనివాసరావు, జ్యోతుల మణికంఠ దంపతులు ఉత్సవ పీఠలపై కూర్చొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు మండలి హనుమంతరావు నాయకులు చుండూరి శేఖర్, తదితరలు పాల్గొన్నారు. అలాగే స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో బుధవారం గణపతి నవరాత్రి మహెూత్సవాల భాగంగా 3వ రోజు శ్రీ శ్వేత గణపతి అలంకారంలో భక్తులకు దర్శించినమిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్య నారాయణరావు, బొర్రా రవికుమార్ పాల్గొన్నారు. **ఉంగుటూరు** : ఉంగుటూరు మండలం చాగంటిపాడు గ్రామంలో శ్రీ సురభి గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తెదేపా అధ్యక్షులు ఆరుమళ్ల వెంకట కష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కమిటీ మెంబెర్ జంపా నాగరమేష్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్కింగ్, డైనింగ్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఒలో ఆధునీకరించిన పార్కింగ్ ప్రదేశాన్ని, డైనింగ్ హాల్‌ను నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా బుధవారం ప్రారంభించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పరిపాలనా విభాగ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్, పార్కింగ్ ప్రదేశాన్ని సిబ్బంది సౌలభ్యం కోసం ఆధునీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, డిసిపి ఉదయరాణి, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



డైనింగ్ హాలును పరిశీలిస్తున్న సిపి

బ్యాంకు ఉద్యోగిపై కత్తితో దాడి

ప్రజాశక్తి-భవానీపురం: ఐడిఎఫ్‌సి బ్యాంక్‌లో పనిచేస్తున్న కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌ను కస్టమర్ కత్తితో దాడిచేసి గాయపర్చిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్ కాలేజీ, లలితమ్మ వీధి, మాచవరంలో ప్రత్తిపాటి జయకర్ నివాసం ఉంటారు. ఆయన భవానీపురంలో గల ఐడిఎఫ్‌టి బ్యాంక్‌లో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తుంటారు. అయితే భవానీపురంలోని రివర్స్ షైన్ అపార్ట్‌మెంట్, ఫస్ట్‌ఫోర్‌లో నివాసం వుండే బ్యాంక్ కస్టమర్ అయిన ఎస్.కె. అల్తాఫ్ ఇంటికి వెళ్ళమని సంబంధిత బ్యాంక్ మేనేజర్ అనిల్ బుధవారం ఉదయం కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ ప్రత్తిపాటి జయకర్‌ను కలెక్షన్ నిమిత్తం, బ్యాంకుకు సంబంధించి నోటీసులు ఇద్దామని ఇంటికి వెళ్ళాడు. కొద్ది సేపటికి బయటకి వచ్చిన అల్తాఫ్ బ్యాంక్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ జయకర్‌ను బూతులు తిడుతూ ఇంటికి ఎందుకు వచ్చావని కత్తితో తలమీద, ఎడవ ఛాతి పైభాగం, ఎడమ భుజం వెనుక భాగాన కత్తితో మూడుసార్లు గాయపరిచాడు. దీంతో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ విషయాన్ని బ్యాంక్ అధికారులకు తెలియపరిచి, భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడిని వైద్యం నిమిత్తం హాస్పిటల్ తరలించారు. కత్తితో పొడిచిన ఎస్‌కె అల్తాప్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు భవానీపురం పోలీసులు బుధవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

సెంట్రల్ పోలింగ్ స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ మున్సిపల్ కమీషనర్ మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్, బుధవారం రాబోయే ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పరిశీలించారు . సెంట్రల్ నియోజకవరం లో ఉన్న 187 నుండి 257 పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న శారద కళాశాల, చిత్తూరు పబ్లిక్ స్కూల్, టివి వెంకటేశ్వరరావు ఎంపిఎల్ స్కూల్, బిషప్ స్కూల్, మడోన్నా పబ్లిక్ స్కూల్ మరియు డాన్ బాస్కో స్కూల్‌తో సహా వివిధ విద్యా సంస్థలు పరిశీలించారు. రాబోయే ఎన్నికలలో విజయవాడ పౌరులకు సజావుగా, సమర్థవంతంగా ఓటింగ్ ప్రక్రియను పరిశీలించి సులభతరం చేయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలు ఉన్నాయని చూసారు . పోలింగ్ స్టేషన్‌లు ఓటర్లకు సులభంగా అందుబాటులో ఉన్నాయా మరియు ఓటర్లకు మార్గనిర్దేశం చేయడానికి సరైన సంకేతాలు చూపడానికి వీలు ఉన్నాయా లేదా అని చూసారు. ఓటర్లు, ఎన్నికల సిబ్బంది భద్రతపై ప్రతి పోలింగ్ స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలు, సీటింగ్ ఏర్పాట్ల లభ్యతను పరిశీలించారు.

కాలువలపై బ్యానర్లు, హోర్డింగ్‌లు నిషేధం

ప్రజాశక్తి-విజయవాడ: స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్యనిర్వాహక అధికారుల సూచనలత కాలువలు, ఇతర నీటి వనరులలో చెత్త, వ్యర్థాలను ప్రజలు వేయకుండా అన్ని వంతెనలు, కాలువలపై ఐరన్ మెష్‌లను ఏర్పాటు చేశారు. అయితే కాలువలపై ఏర్పాటు చేసిన ఇనుప మెష్‌పై అనధికారికంగా బ్యానర్లు, హోర్డింగ్‌లను అతికించడం, వేలాడదీయడం నిషేధమని డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సైరన్ రాయ్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యలపై మధ్యవర్తిత్వ కమిటీలు : జెసి

ప్రజాశక్తి-మైలవరం: సమస్యల పరిష్కారానికి మధ్యవర్తిత్వ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వ కమిటీల చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో మధ్యవర్తిత్వ కమిటీలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కమిటీల గురించి ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కషి చేస్తున్నామన్నారు. ఒక సమస్య గురించి అర్జీదారుడు అధికారులు ఇచ్చిన సమాధానంతో సంతప్తి చెందకపోతే మరలా ఆ సమస్య గురించి రీఓపెన్ చేసుకోవచ్చన్నారు. అర్జీల గురించి 15 రోజులకు ఒకసారి చీఫ్ సెక్రటరీ రివ్యూ చేయటం జరుగుతుందన్నారు. వారానికి రెండు మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నాలుగు వేల సమస్యలు రాగా 3,700 పరిష్కారం అయ్యాయన్నారు. డ్రైనేజీలకు సంబంధించిన సమస్యలే అధికంగా వస్తున్నాయన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అదితిసింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమస్యలను వింటున్న జెసి సంపత్‌కుమార్

బ్లూమింగ్ డేల్‌ను సందర్శించిన ఐబి బృందం

ఇంటర్నేషనల్ విద్యా విధానం అమలు పట్ల ప్రశంసలు



వివరాలు తెలుసుకుంటున్న ఐబి బృందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

గంగూరులోని బ్లూమింగ్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు యూరప్‌కు చెందిన ఐబి (ఇంటర్నేషనల్ బక్యూలరేట్) ప్రతినిధి బృందం బుధవారం పాఠశాలను సందర్శించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ హర్‌సిమ్రాన్ కౌర్ తెలిపారు. తమ పాఠశాలలో అనుసరిస్తున్న విద్యా విధానం, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ విద్యా విధానంలో ఏవిధంగా అమలు చేస్తున్నదీ వారు పరిశీలించారని తెలిపారు. తమ పాఠశాలను సందర్శించిన బృందంలో యూరప్‌కు చెందిన ఇంటర్నేషనల్ విద్యా విధానం ప్రతినిధులు ఆంటోని బెగున్, వాషింగ్‌టన్‌కు చెందిన మాథ్యూ కాస్టెల్లో, సౌత్ ఏషియా సీనియర్ డెవలప్‌మెంట్ ప్రతినిధి మహేష్ బాలకృష్ణన్, ఆంధ్ర రాష్ట్ర అసెస్‌మెంట్ బోర్డు ప్రతినిధి సతీష్‌లు సందర్శించారని తెలిపారు. ఈసందర్భంగా వారికి తమ పాఠశాల విద్యార్థులు, బోధనా సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారని తెలిపారు. అనంతరం ఐబి ప్రతినిధులు తరగతి గదులను సందర్శించి పాఠశాల కరిక్యులమ్, ఇంటిగ్రేషన్ టీచింగ్, హెూలిస్టిక్ అప్రోచ్ విధానం గురించి తెలుసుకున్నారని తెలిపారు. దీనిలో భాగంగా బిఐఎస్ అందిస్తున్న విద్యా విధానాలు విద్యార్థుల అభివృద్ధికి ఏవిధంగా తోడ్పడుతున్నాయో విద్యార్థులు ఐబి ప్రతినిధులకు వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అనుసరిస్తున్న ఇంటర్నేషనల్ విద్యా విధానం పట్ల ఐబి ప్రతినిధులు ప్రశంసించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అట్లూరి విజయ్‌బాబు, డైరెక్టర్ అట్లూరి సుభాష్ పలువురు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఐడిబిఐ ఆఫర్లు పొడిగింపు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఐడిబిఐ బ్యాంక్ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఎఫ్‌డి పథకాలపై ప్రత్యేకంగా పండుగ ఆఫర్లను పొడిగించినట్లు బ్యాంకు ప్రతినిధి ఈశ్వర్ తెలిపారు. ఈసందర్భంగా బ్యాంకు రీజనల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరిమిత కాల ప్రమోషన్‌లో 444 రోజుల ఎంపికతో లాభదాయకమైన గరిష్ట రేటు ఏడాదికి 7.75 శాతం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే 375 రోజుల ఎంపికతో ఏడాదికి 7.60 శాతం వడ్డీ రేటు అందించనున్నట్లు తెలిపారు. ఈ పండుగ ఆఫర్ విస్తరణ అక్టోబర్ 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. బ్యాంక్ 271 రోజుల నుండి ఒక ఏడాది కన్నా తక్కువ మెచ్యూరిటీ స్లాబ్‌లో 50 బేసిస్ పాయింట్లు రేట్లను ఆకర్షణీయంగా అందిస్తున్నామని తెలిపారు. ఏడాదికి 6.75 శాతం గర్షి రేటును అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు బ్యాంకు కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

24న జిల్లాస్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కానూరులోని స్కాట్ స్ప్రెన్ స్కూల్‌లో ఈనెల 24వ తేదీన కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ యన్.యం. ఫణికుమార్ అన్నారు. అసోసియేషన్ కార్యాలయం నందు బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ -6, అండర్ -8, అండర్-10, అండర్-12, అండర్-14, అండర్-16 విభాగాలలో వివిధ ఏజ్ గ్రూపులలో పోటీలు జరుగుతాయని తెలిపారు. బాలబాలికలకు విడి విడిగా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో పాల్గొనేవారు తప్పకుండా ఎపిచెస్ డాట్ ఓఆర్‌జిలో తమ పేర్లను శనివారం సాయంత్రం 6 గంటలలోగా నమోదు చేసుకోవాలన్నారు. స్పాట్ ఎంట్రీలు ఉండవని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో ప్రతి ఏజ్ గ్రూపు బాలురు, బాలికల నుండి ఒకొక్కరిని ఎంపికచేసి , రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి అక్టోబరు 15వ తేదీన నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. వీటికి సంబంధించిన ఇతర వివరాలకు 9700775220, 9247153387 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థుల్లో స్కిల్స్ పెంచాలి : డిఇఒ



డిఇఒకు పుస్తకాన్ని అందజేస్తున్న హుస్సేన్, భానుకిరణ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పాఠశాల విద్యార్థులకు స్కిల్స్ పెంపొందించి, విద్యార్థులకు చక్కటి విజ్ఞానం అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక కోరారు. నగరంలోని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇఎంపిడి ఎపి ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో రూపొందించిన మాన్యువల్ పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖాధికారికి అందచేశారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ విద్యార్థులకు ఎంటర్‌పెన్యూర్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను అందించే కార్యక్రమంలో భాగంగా ఈమెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. స్కిల్స్, ఫైనాన్షియల్ లిటరసీ మీద అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులకు ఎంటర్‌పెన్యూర్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ అవసరమని తెలిపారు. దీని ద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సైన్సు ఆఫీసర్లు మైనం హుస్సేన్, జంపాన భాను కిరణ్ పాల్గొన్నారు.



ఆకట్టుకుంటున్న హెక్టార్ డీజిల్ కారు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఎంజి హెక్టార్ డీజిల్ కారు అత్యధిక మందిని ఆకట్టుకుంటుందని, అత్యాధునిక టెక్నాలజీతో మార్కెట్లోకి తీసుకువచ్చారని సంస్థ ప్రతినిధి కె.ఎం.కె. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. హైవే మీద విశేష స్థాయిలో లీటరుకు 21 కిలో మీటర్ల మైలేజిని అందిస్తూ, తన పోటీదారులను అధిగమిస్తుందన్నారు. 2.0 లీటర్ల టర్బో ఛార్జెడ్ డీజిల్ ఇంజన్‌తో పాటు 170 హార్స్ పవర్‌ను కలిగిఉందన్నారు. 350 ఎన్‌ఎం టార్క్ దీని ప్రత్యేకత అన్నారు. డ్రైవింగ్ అనుభవానికి అనువుగా సులువైన 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా హాయిగా ఉండే 6 స్పీడ్ ఆటోమేటిక్ దీని ప్రత్యేకత అన్నారు. హెక్టార్ డీజిల్ విశాలమైన, సౌకర్యవంతమైన, అత్యంత శ్రద్ధతో తీర్చిదిద్దారని ఇంటీరియర్ అద్భుతంగా ఉంటుందని తెలిపారు.

పెద్దవరం జడ్‌పి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ

జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలలో పెద్దవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 19వ తేదీన నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ వాలీబాల్ అండర్ 14, అండర్ 17 బాలబాలికల నియోజకవర్గ స్థాయి సెలక్షన్ లో పెద్దవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నాగహర్షిత, దివ్య, శిరిష, శ్రీ లక్ష్మీ, నవిత, జయశ్రీ, సబీరలు జిల్లా స్థాయికి ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాకమూరు శ్రీనివాస్ ప్రసాద్ బుధవారం తెలిపారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ఆడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాకమూరు శ్రీనివాస్ ప్రసాద్, పిఇటి కొట్టు వెంకటేశ్వర్లు సిబ్బంది అభినందించారు.



జిల్లాస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు